

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,31 డిశంబర్ 2025

8 పేజీలు




## వైకుంఠపురిగా మారిన

# వాడపల్లి





కోనసీమ తిరుమలగా సుప్రసిద్ధమైన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్ఛారణలతో, గోవింద నామ స్మరణలతో మారుమోగింది. స్వామివారు ఉత్తర ద్వారం గుండా దర్శనమిచ్చి భక్తులను కటాక్షించారు.



- ఉత్తర ద్వారం గుండా గోవిందుడి అభయప్రదానం!
- కోనసీమ తిరుమలలో సంభారంగా ముక్కోటి..
- గరుడ వాహనంపై విహరించిన కలియుగ దైవం!
- గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించిన వాడపల్లి..
- వైకుంఠ ద్వార దర్శనంలో తరించిన భక్తజనం
- ఉత్తర ద్వారం ద్వారా దర్శించిన ఎంపీ హరీష్, ఎమ్మెల్యే బండారు, జనసేన ఇన్చార్జ్ శ్రీనివాస్, జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల

- మిగతా 2 లో..

## కాకినాడ పోలీసు

# 'విజయ కేతనం'

- ఎస్పీ బిందు మాధవ్ మార్క్ పోలీసింగ్!
- ప్రజల చెంతకు పోలీసింగ్..

2025లో కాకినాడ పోలీసు శాఖ అద్భుత ప్రగతి







శాంతి భద్రతల పరిరక్షణలో కాకినాడ జిల్లా పోలీసు శాఖ 2025 సంవత్సరంలో ఒక నూతన ఒరవడిని సృష్టించింది. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి.బిందు మాధవ్ ఐ.పి.ఎస్. సమర్థవంతమైన నాయకత్వంలో జిల్లా పోలీసు యంత్రాంగం కేవలం నేర నియంత్రణకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతలోనూ అగ్రగామిగా

- మిగతా 2 లో..

నేర నియంత్రణలో రాటుదేలడం, సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందంజలో ఉండటం, అన్నింటికీ మించి సామాన్యుడికి భరోసా కల్పించడం.. ఇదీ 2025 సంవత్సరంలో కాకినాడ జిల్లా పోలీసు యంత్రాంగం సాధించిన ప్రగతి. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐ.పి.ఎస్. సమర్థవంతమైన నాయకత్వంలో జిల్లా పోలీసులు సాధించిన విజయాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉన్నాయి."పోలీస్ అంటే భయం కాదు.. ఒక నమ్మకం" అని నిరూపించింది. కాకినాడ జిల్లా పోలీసు శాఖ. గడిచిన ఏడాది కాలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్పీ బిందు మాధవ్అనుసరించిన వినూత్న వ్యూహాలు జిల్లాలో నేరాల గ్రాఫ్‌ను గణనీయంగా తగ్గించాయి. మంగళవారం విడుదల చేసిన వార్షిక నివేదిక పోలీసుల అంకితభావాన్ని, ప్రజలతో వారికి ఉన్న అనుబంధాన్ని స్పష్టంగా చాటిచెబుతోంది." ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ వార్షిక సమీక్షపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో కొమ్మన సతీష్ అందించిన ప్రత్యేక రిపోర్ట్...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

## 2025లో గణనీయంగా

# రాష్ట్రాభివృద్ధి

- 60 విజయాలతో ముందుకు
- గత ప్రభుత్వ అరాచక పాలన నుంచి అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని నడిపించాము
- కొత్తపేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** వైసిపి అరాచక పాలనలో కుదేలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి 18 నెలల కూటమి పాలనలో ఎనలేని అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. మంగళ వారం ఆయన రావులపాలెం క్యాంపు కార్యాలయంలో

- మిగతా 2 లో..

# వైకుంఠపురిగా మారిన వాడపల్లి

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి మహా పర్వదినాన్ని పురస్కరించుకుని వైకుంఠ ద్వార దర్శన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయమంతా ఆధ్యాత్మిక శోభతో పరిడవిల్లింది. మంగళవారం తెల్లవారుజామున స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తొలి హారతితో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతులతో పరవశించింది. వైకుంఠ ద్వారం గుండా దర్శనం లభిస్తే మహా పుణ్యఫలం కలుగుతుందనే విశ్వాసంతో తెల్లవారుజామున నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు నిర్వహించి అనంతరం ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా స్వామివారు గరుడ వాహనంపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు నేనున్నానంటూ అభయ ప్రదానం చేశారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించాయి. ఈ తొలి దర్శన కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ కుమార్ మధుర్, కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజులతో కలిసి సకుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు ప్రజాప్రతినిధులందరికీ వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం ఎంపీ గంటి హరీష్ కుమార్ మధుర్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి రోజున వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కోనసీమ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, వాడపల్లి వెంకన్న దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల జీవితాల్లో శాంతి, భద్రత, సంక్షేమం మరింత పెరగాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి–సంక్షేమం రెండింటినీ సమానంగా సాధించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. వేడుకలలో భాగంగా ఆలయాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చిత్రపటాలను ప్రజాప్రతినిధులు తిలకించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రతిష్టమైన ఏర్పాట్లు చేసిన ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావులను అభినందించారు. పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, బిసి కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి దంపతులు, జాయింట్ కలెక్టర్ నిశాంతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్, బండారు సచిన్, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు, ఆలయ ధర్మకర్తలు, అధికారులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భీమవరంలో డిజిటల్ లైబ్రరీ, చిల్డ్రన్ పార్క్‌కు శంకుస్థాపన

**భీమవరం:** 'భవ్య భీమవరం'లో భాగంగా భీమవరం పట్టణంలో రూ.1.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న డిజిటల్ లైబ్రరీ, చిల్డ్రన్ పార్క్ పనులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం శంకుస్థాపన చేశారు. విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, డాక్టర్ బి.వి.రాజు ఫౌండేషన్ సహకారంతో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద వీటిని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలంలో 47 సెంట్ల విస్తీర్ణంలో చిల్డ్రన్ పార్క్, 39 సెంట్ల విస్తీర్ణంలో కమ్యూనిటీ లైబ్రరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో వీటిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.

ఈ లైబ్రరీ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు, పుస్తక ప్రియులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పార్కు పిల్లలకు వినోదాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. దాతల సహకారంతో ఇప్పటికే పట్టణంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, విష్ణు కాలేజ్ డైరెక్టర్ పి.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# 2025లో గణనీయంగా రాష్ట్రాభివృద్ధి

మొదటిపేజి తరువాయి

మీడియాతో మాట్లాడారు. 2025లో కూటమి ప్రభుత్వం సాధించిన60 విజయాలను వివరించారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో కొత్తపేట నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందజేశామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లను రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. దీపం–2 క్రింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసాపింఛన్లకింద ఇప్పటి వరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం చేయడం జరిగిందని, 2025లో రూ.33,000 కోట్లు పంపిణీ చేశామన్నారు. మత్స్యకార భరోసా కింద ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఏడాదికి రూ.15,000లను 2.90 లక్షల మంది లబ్ధిదారులకు రూ.436 కోట్లు జమ చేశామన్నారు. 204 అన్నా క్యాంటిన్లు నిర్వహిస్తూ పేదలకు 5 రూపాయలకే మంచి భోజనం అందిస్తున్నామని, త్వరలో కొత్తపేటలో సైతం అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులను కేటాయించామన్నారు. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ జరిపిన సంగతి గుర్తు చేశారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మైనారిటీ సంక్షేమానికి రూ.3,670 కోట్లు వ్యయం చేశామని, 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు అందజేశామని తెలిపారు. ఇమామ్లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు అందజేసినట్లు తెలిపారు. పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాలను పెంచామన్నారు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంచామని, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం అందించామని, మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ చేశామన్నారు. మెగా డీఎస్సీ కింద 15,941 టీచర్ పోస్టులను భర్తీ చేశామన్నారు. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి చేశామని, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంచామని తెలిపారు. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని, మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం చేశామన్నారు. కొత్తపేటలో డివిజనల్ కార్యాలయాల ఏర్పాటు జరిగిందని అన్నారు. వాడపల్లి దేవస్థానం అభివృద్ధి జరుగుతుందన్నారు. రూ.80 కోట్లతో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఎన్ఆర్జీఎస్‌లో రహదారుల అభివృద్ధి జరుగుతుం దన్నారు. డ్రాగన్ పడవల పోటీలతో పర్యాటక పరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో ఏ మాత్రం అభివృద్ధి జరగదు అనే పరిస్థితి ప్రజల్లో ఉండేదని ఆ స్థితి నుంచి ఊహించని విధంగా అభివృద్ధి చేశామన్నారు. సాగు నీరు, తాగు నీరు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. లొల్ల లాకుల పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. శక్తి వంచన లేకుండా రాష్ట్రం, నియోజకవర్గం, గ్రామాల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి, బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, సాధనల శ్రీను, సరిపెల్ల శ్రీనివాసరాజు, అత్తిలి వెంకటేశ్వరావు, సిద్దిరెడ్డి శ్రీను, పసుపులేటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ పోలీసు 'విజయ కేతనం'

మొదటిపేజి తరువాయి

నిలిచింది. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన సంవత్సరాంతపు ప్రెస్ మీట్‌లో ఎస్పీ సమర్పించిన వార్షిక నివేదికను పరిశీలిస్తే, జిల్లాలో పోలీసుల పనితీరు ఎంతటి లోతైన మార్పులకు లోనయ్యిందో స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతను క్షేత్రస్థాయి పోలీసింగ్‌కు అనుసంధానించడంలో ఎస్పీ బిందు మాధవ్ విజయం సాధించారు. గడిచిన ఏడాదిలో క్లిష్టమైన కేసులను ఛేదించడంలో సిబ్బందికి అందించిన దిశానిర్దేశం, ఫోరెన్సిక్ మరియు సైబర్ విశ్లేషణ విభాగాలను బలోపేతం చేయడం ద్వారా నేరస్తుల ఆటకట్టించడంలో జిల్లా పోలీసులు ముందంజలో నిలిచారు. నేటి డిజిటల్ యుగంలో పెను సవాలుగా మారిన సైబర్ నేరాల విషయంలో జిల్లా పోలీసు శాఖ అవలంబించిన వ్యూహం ప్రశంసనీయం. కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, ప్రతి గ్రామంలోనూ సైబర్ అవగాహన సదస్సులు నిర్వహించి, బాధితులు ఆర్థికంగా నష్టపోకుండా తక్షణమే స్పందించే వ్యవస్థను బలోపేతం చేశారు. మహిళలు మరియు పిల్లల భద్రత కోసం ప్రత్యేకించి రూపొందించిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలను ఇచ్చాయి. రహదారి భద్రత విషయంలో జిల్లాలోని ప్రధాన కూడళ్లు మరియు ప్రమాదకర ప్రాంతాలను శాస్త్రీయంగా విశ్లేషించి, అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగారు. ఇది జిల్లా పోలీసుల ముందుచూపుకు నిదర్శనంగా నిలుస్తోంది. అంతేకాకుండా, పోలీసులకు మరియు ప్రజలకు మధ్య ఉండే అగాధాన్ని తొలగించి, 'స్నేహపూర్వక పోలీసింగ్' ద్వారా ప్రజల్లో భరోసా నింపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, కమ్యూనిటీ పోలీసింగ్ పద్ధతులను అమలు చేయడం వల్ల నేరాల రేటు తగ్గడమే కాకుండా, జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొంది. ఈ వార్షిక నివేదిక కేవలం గణాంకాల పట్టిక మాత్రమే కాకుండా, జిల్లా పోలీసుల అంకితభావానికి, నిరంతర కృషికి ఒక నిలువుటద్దంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, కాకినాడ ఎస్డిపిఓ దేవరాజ్ మనీష్ పాటిల్, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.ఎస్.ఎన్.మూర్తి మరియు ఇతర అధికారులు పాల్గొని ఎస్పీ నేతృత్వంలో సాగిన ఈ విజయవంతమైన ప్రయాణాన్ని విశ్లేషించారు.

## రైజ్ ఇండియా ఫార్మ స్యూటికల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం ,మేజర్‌న్యూస్:** ఇండస్ట్రీస్ నెలకొల్పి తద్వారా నిరుద్యోగ సమస్య ను పరిష్కరించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు కల నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ విప్, బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు గ్రామంలో రైజ్ ఇండియా ఫార్మ స్యూటికల్స్ అనే నూతన ఫ్యాక్టరీని ఆయన రిబ్బన్ కత్తిరించి ఈరోజు ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆయన అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో పాటుగా నిరుద్యోగ సమస్య వెంటాడుతున్న ప్రస్తుత తరుణంలో రాష్ట్రానికి నూతన ఇండస్ట్రీస్ ను రప్పించడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి ఆలోచనను తాము ఆచరణలో పెడుతున్నామని తెలిపారు. దీనికి యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ వారిచే ఇటువంటి ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసేందుకు వారికి అవసరమైన తోడ్పాటును అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, నల్లగంచి రాంబాబు జనసేన, తెలుగుదేశం, బీజేపీ, కూటమి నాయకులు ఉన్నారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల స్వచ్ఛంధ రక్తదానం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినులు, వాలంటీర్లు శ్రీయువసేన బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజర్ బి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ది.30-12-2025న శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించిన రక్తదానంలో ఆధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి యొక్క రక్త గ్రూపు మీద అవగాహన కలిగి ఉండాలని మారుతున్న వాతావరణం దృష్ట్యా ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో ఒక్కొకసారి రక్తం కీలక పాత్ర పోషిస్తుందని, అటువంటి అత్యవసర పరిస్థితులలో ఇటువంటి బ్లడ్ బ్యాంకుల నుంచి రక్తాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఆదిత్య మహిళ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తలసేమియా, డయాలసిస్ వంటి వ్యాధులను ఎదుర్కోవడానికి రక్తం అవసరం అవుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితులలో రక్తదాతల గురించి ప్రయత్నించకుండా ఈ బ్లడ్ బ్యాంకు ద్వారా అత్యవసర పరిస్థితులలో రక్తాన్ని పొందవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి రక్తదానం యొక్క అవశక్యతను తెలుసుకోవాలి అని పేర్కొన్నారు. ట్రస్ట్ హాస్పటల్ డైరెక్టర్ డా॥ రామకృష్ణగారి జన్మదినం సందర్భంగా మరియు రక్తకొరత అధికంగా వున్న ఈ రోజులలో విద్యార్థినులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం అని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, మాట్లాడుతూ రక్తం తయారు చేయలేనిది అని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు.

ఆలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ యువసేన ఫౌండర్ సతీష్ కుమార్‌ని, అలాగే ఈ కార్యక్రమములో పాల్గొన్న ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్. సత్యవతి, వాలంటీర్లను మరియు విద్యార్థినులను అభినందించారు.

# నల్లమిల్లి సతీష్ రెడ్డికి 'ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్' అవార్డు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వానికి చెందిన ఐ.సి.టి.అకాడమీ సంస్థ ది.30-12-2025న విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో 71వ ఐ.సి.టి.అకాడమీ బ్రిడ్జ్ కాన్ఫరెన్స్‌లో ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డును ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ అందుకున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ మరియు ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. "ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్" అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు గ్రహీత ప్రో.ఛాన్సలర్ డా. ఎన్.సతీష్ రెడ్డి మాట్లాడుతూ, అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో అసాధారణ నాయకత్వాన్ని మరియు విద్యా నైపుణ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆదిత్య అనుసరిస్తున్న ప్రభావవంతమైన ప్రయత్నాలను అభినందిస్తూ, ఐ.సి.టి. అకాడమీ బోర్డు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ అవార్డు తో మరింత సంస్కరణలతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి మరింత ఉత్సాహంగా ముందుకు వెళతామని అన్నారు.

ఐసిటి అకాడమీ అనేది భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు పరిశ్రమల సహకారంతో చేపట్టిన ఒక కార్యక్రమం. ఐసిటి అకాడమీ ఒక లాభాపేక్ష లేని సంస్థ. ఈ సంస్థ ద్వారా ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు అందుకోవడం




ఆనందంగా ఉందని అన్నారు.

అవార్డు గ్రహీత డా. నల్లమిల్లి సతీష్ రెడ్డికి ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ నల్లమిల్లి శృతి, ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ నల్లమిల్లి కృష్ణ దీపక్ రెడ్డి, ఆదిత్య డిగ్రీ&పి.జి.కళాశాలల డైరక్టర్ డా॥ నల్లమిల్లి సుగుణ మరియు ఆదిత్య యూనివర్శిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో. ఎం.బి.శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సలర్లు డా.ఎస్.రమాశ్రీ, డా.ఆదిరెడ్డి రమేష్, డా.రవి తంగజన్, రిజిస్ట్రార్ డా.జి.సురేష్, వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు అభినందనలు తెలియజేశారు.

# అభివృద్ధి ఫలాలు సాధించాలి



**– జి.పి. జూయలర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు, జనసేన ఇన్చార్జ్ శ్రీనివాస్**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** బంగారం వ్యాపారం ద్వారా అభివృద్ధి పదాలు సాధించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం కోనసీమ తిరుమల వాడపల్లి వెళ్ళే మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన కె.వి.ఆర్ ఆర్ట్ విల్లా, జి.పి. జాయలర్స్ ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ బండారు శ్రీనివాస్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించాలని సూచించారు. వారి వ్యాపారాభివృద్ధి జరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయలర్స్ అధినేత కె.గీతా ప్రవల్లిక, జి.ప్రత్యూష, ముక్కవల్లి శ్రీరామచంద్రమూర్తి, మిద్దె ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన దురుపూడి సిద్దార్థ, దురుపూడి వెంకట అభిరామ్, వారి కుటుంబ సభ్యులు రూ.1,02,000లు విరాళంగా అందజేశారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చిన జగన్మోహనుడు

**– అన్నదాన పథకానికి విరాళాలు**






**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామివారు మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రాతక్కాల అర్చన, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం, లలితా పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏర్పాట్లను చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి పర్యవేక్షించారు. నిత్య అన్నదాన పథకానికి నిడదవోలుకు చెందిన దూరుపూడి శ్రీనివాస్, నాగమణి దంపతులు స్వామివారిని దర్శించుకొని రూ.10,116లు; రాజమహేంద్రవరంకు చెందిన బొండపల్లి వరలక్ష్మి రూ.25,116లు; హైదరాబాద్‌కు చెందిన చల్లా విజయ్ కుమార్ శర్మ దంపతులు రూ.5,116లు విరాళంగా అందజేశారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. దాతలకు ఈవో స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## హిందూ సమ్మేళన కరపత్రం విడుదల



**చింతూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.) ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వంద సంవత్సరాల నిరంతర కృషి, సఫల కార్యాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తు సాధన మార్గాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడమైందని, ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటాలని, చింతూరులో జనవరి మూడో తేదీన జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వహణ సమితి లో కరపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆ సమితి కరపత్రాన్ని స్థానిక విఘ్నేశ్వర ఆలయంలో విడుదల చేశారు. శనివారం క్రికెట్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని, విశిష్ట అతిథిగా పూర్వ జనానంద సరస్వతి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే ముఖ్య అతిథిగా గడ్డం రాంబాబు, మహిళా వక్తగా బొమ్మా రెడ్డి రమణి పాల్గొంటారని హిందు సమ్మేళన నిర్వాహణ కమిటీ తెలిపారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ‘వ్యూహ 2కె25’లో సత్తా చాటిన ‘ఆదిత్య’ విద్యార్థినులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తమ కళాశాలకు చెందిన విద్యార్థినిల ఐడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్ వారు నిర్వహించిన మేనేజ్‌మెంట్ ఫెస్ట్ ‘వ్యూహ 2కె25’ లో విజేతలుగా నిలిచారని తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులు చాలానే ఉన్నప్పటికీ వాటిలో బిబిఎ, బిబిఎ డిజిటల్ మార్కెటింగ్ కీలకమని చెప్పాలి. తమ కళాశాలలో బిబిఎ ఫైనాన్స్, మార్కెటింగ్ ఇలాంటి వివిధ రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, చదువు పూర్తాకాకముందే విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు. ఇందుకు కారణం విద్యార్థులు అకడమిక్ నాలెడ్జ్‌తోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ అలవరుచుకోవడానికి సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ మీద అవగాహన కలిగివుండటం అని అన్నారు. వ్యాపార రంగంలో దిగ్గజం అగ్రనేత రతన్ టాటా జన్మదినం సందర్భంగా ఐడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్ వారు నిర్వహించిన మేనేజ్‌మెంట్ ఫెస్ట్ వ్యూహ 2కె25లో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకున్న తమ విద్యార్థినిలను అభినందించారు. ఈ సందర్భంగా ఆదిత్య మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ఇలాంటి పోటీలవల్ల విద్యార్థినిలలో ఆత్మవిశ్వాసం, పోటీతత్వం పెరిగి వారు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. కార్పొరేట్ ప్రపంచంలో తమ పూర్వ విద్యార్థులు మార్కెటింగ్, అడ్వర్టైజింగ్, బ్యాంకింగ్ కన్సల్టెన్సీ, డిజిటల్ మార్కెటింగ్, తదితర రంగాలలో ఉద్యోగాలు సాధించారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థినులకు కార్యనిర్వాహక నైపుణ్యాలు, మేధోపరిజ్ఞానం అలవరుతుందని తెలిపారు. ఆ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన బి.మీనాక్షీని ప్రశంసించారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థినులు బి- క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన మొదటి సంవత్సర బిబిఎ విద్యార్థినీలు : సహస్ర, సింధూజ, అక్షయ, ద్వితీయ బహుమతి సాధించిన మొదటి సంవత్సర బిబిఎ- డిజిటల్ మార్కెటింగ్ విద్యార్థినీలు : హర్షిత, సి.హెచ్ మధు, నారాయణి.

డిజిటల్ పోస్టర్ పోటిలలో ప్రథమ బహుమతి మొదటి సంవత్సర బిబిఎ- డిజిటల్ మార్కెటింగ్ విద్యార్థిని : సునేరి మెహతా, ద్వితీయ బహుమతి సాధించిన పూర్ణిమ.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థినిలు విజేతలుగా గెలుపొందడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు, విజేతలను అభినందించారు.

# శ్రీ సత్యదేవుని ఉత్తర ద్వార దర్శనం

**- అధిక సంఖ్యలో వచ్చి శ్రీస్వామి, అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**





**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ స్వామి, అమ్మవారిని వేకువజామున సుప్రభాత సేవతో మేలుకొల్పి అభ్యంగస్నానం ఆచారింపచేసి నూతన పట్టు వస్త్రాలను ధరింపచేసారు. నాలుగు గంటల నుంచి ప్రధాన ఆలయంలో విశేష పూజలు, అభిషేకములు ప్రత్యేక పూజలు మరియు స్వామి, అమ్మవారిని వివిద సుగంధ భరితమైన పుష్పాలతో అలంకరించి ఉత్తర ద్వారం ద్వారా వేకువ జామున నుండి భక్తులకు దర్శనం కల్పిం చారు. వేద పండితులు, అర్చకులు, చైర్మన్ ఐ.వి.రోహిత్, కార్య నిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు పాల్గొన్నారు. తెల్లవారుజామున ఐదు గంటల నుండి భక్తులను ఉత్తర ద్వారదర్శనానికి అనుమతించారు. శ్రీస్వామి, అమ్మవార్లను ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో రత్నగిరికి విచ్చేశారు. అనంతరం ఉదయం 11 గంటలకు స్వామి, అమ్మవార్లను వెండి రథంపై గ్రామ సేవ నిర్వహించారు. రత్నగిరిపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసిన దేవస్థానం అధికారులు, దర్శనం లైన్‌లో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలవకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించారు. దర్శనానంతరం భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఇద్దరికి జెఎన్టీయుకె ‘డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ’ అవార్డులు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు నూతులపాటి రాజేష్ బాబు మరియు బండాని అనిల్ కుమార్‌లు సమర్పించిన సిద్ధాంత వ్యాసాలు జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందాయి. నూతులపాటి రాజేష్ బాబుకు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలోను మరియు బండాని అనిల్ కుమార్‌కి ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలోను పిహెచ్‌డి ‘డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ’ అవార్డులు లభించాయి.

నూతులపాటి రాజేష్ బాబు సమర్పించిన సిద్ధాంత వ్యాసం ‘మోడర్నైజింగ్ పవర్ సిస్టమ్ కంపోనెంట్స్ విత్ ది పెనెట్రేషన్ ఆఫ్ ఫోటోవోల్టాయిక్ పవర్ జనరేషన్ టు ఇంప్రూవ్ గ్రిడ్ పర్ఫార్మెన్స్ ఇన్ టర్మ్స్ ఆఫ్ రిలైబిలిటీ అండ్ ఎఫిషియెన్సీ’ ను ఒంగోలులోని క్యూఐఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీ రింగ్ & టెక్నాలజీ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఎం.వేణు గోపాలరావు మరియు కాకినాడ లోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకి నాడ (యుసిఇకె) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

బండాని అనిల్ కుమార్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం ‘ఏన్ ఆప్టిమల్ పవర్ కన్‌స్ట్రెయింట్ రౌటింగ్ స్కీమ్ ఫర్ మొబైల్ అడ్‌హాక్ నెట్‌వర్క్స్’ ను నంద్యాలలోని శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. ఎం.వి.సుబ్రహ్మణ్యం మరియు కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా. కె.సత్య ప్రసాద్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# హెట్రో డ్రగ్స్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల విద్యార్థులు ప్రముఖ హెట్రో డ్రగ్స్ సంస్థ చే నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో చక్కని ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియ జేశారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రతిష్టాత్మక ఔషధ తయారీ సంస్థ హెట్రో డ్రగ్స్ వారిచే క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నఈ ఇంటర్వ్యూలలో బి.ఎస్.సి (రసాయన శాస్త్రం) విభాగానికి చెందిన 392 మంది విద్యార్థులు ఎంపికయ్యారని డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు. డిగ్రీ సిలబస్‌తో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ మరియు కంపెనీ బేస్డ్ ట్రైనింగ్‌ను ఇవ్వడం వలన మరియు మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించడం వలన పెద్ద ఎత్తున విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఆదిత్య డిగ్రీ కళాశాల సెక్రెటరీ డా. ఎన్.సుగుణా రెడ్డి తెలిపారు. హెట్రో డ్రగ్స్ హెచ్.ఆర్. ప్రతినిధులు ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతనంతో పాటు భవిష్యత్తులో మంచి కెరీర్ అవకాశాలు ఉంటాయని తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డా.ఎన్.సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్.నాయుడు, ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, అలాగే రసాయన శాస్త్ర విభాగాధిపతులు కె.సురేష్ మరియు డా.కె.నాగు, ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్స్ ఎల్.దివాకరరావు, కిషోర్ కుమార్, కళాశాలల ప్రిన్సిపాల్స్ హెట్రో డ్రగ్స్ క్యాంపస్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించి, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకన్న సన్నిధిలో కొమ్మన సతీష్ పూజలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉభయగోదావరి జిల్లాల సూర్య బ్యూరో కొమ్మన సతీష్ ఉత్తర ద్వారం ద్వారా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయనకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, ఆశీర్వచనం అందజేసి స్వామి విశిష్టత గురించి తెలియజేశారు.

# వైయస్సార్సీపి అధికార ప్రతినిధి శ్రీధర్ కార్‌పై దాడి, కారు అద్దాలు ధ్వంసం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్ కారుపై గుర్తు తెలియని యువకుడు దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేసిన ఘటన మంగళవారం రావులపాలెంలో చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం శ్రీధర్ రావులపాలెంలోని పార్క్ సమీపంలో అపార్ట్మెంట్లో నివాసముంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బయట నుండి ఇంటికి వచ్చి కారు సెల్లార్‌లో పార్క్ చేసి తన ఫ్లాట్‌కి వెళ్లి లంచ్ చేసి కొద్దిసేపటి తర్వాత కిందికి రాగా కారు అద్దాలు ధ్వంసం చేసినట్లు గుర్తించారు. తదుపరి సీసీ కెమెరాలను పరిశీలించి చూడగా అది కాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యి ఆ యువకుడు ఈతకోట గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తిగా గ్రామస్తులు గుర్తించి సమాచారం అందించారు. అయితే శ్రీధర్ వ్యక్తిగత పని నిమిత్తం అప్పటికే షెడ్యూల్డ్ ప్రకారం వేరే ప్రదేశానికి వెళ్లే సమయం ఆసన్నం కావడంతో ఆ పనిపై ఆయన వెళ్ళిపోయారు.

# రంపచోడవరంలో నేడు 'పోలవరం' కొత్త జిల్లా ఆవిర్భావం!






- వైటీసీలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు
- ప్రారంభోత్సవానికి అధికారులు సన్నాహాలు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త జిల్లాగా 'పోలవరం' రంపచోడవరం కేంద్రంగా ఈనెల 31వ తేదీ బుధవారం ఆవిర్భావం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పోలవరం కొత్త జిల్లాను ఏర్పాటు చేస్తూ తుది నోటిఫికేషన్ మంగళవారం విడుదల చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లాను పునర్వ్యవస్థీకరించి, 'పోలవరం' పేరుతో ఈ నూతన జిల్లాను రూపొందించారు. దీనికి రంపచోడవరం జిల్లా కేంద్రంగా ఉండనుంది.ఆంధ్రప్రదేశ్ జిల్లాల (ఏర్పాటు) చట్టం, 1974 ప్రకారం ఉన్న అధికారాలను అనుసరిస్తూ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ ఈ జీవో 517 విడుదల చేశారు. పోలవరం నూతన జిల్లా 2025, డిసెంబర్ 31 నుండి అధికారికంగా అమలులోకి వస్తుంది. గతంలో ఇచ్చిన ప్రతిపాదనలపై ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత తుది నోటిఫికేషన్ ఇచ్చారు. పోలవరం జిల్లా స్వరూపం ఈవిధంగా ఉంది. కొత్త జిల్లాలో మొత్తం 12 గిరిజన మండలాలు ఉన్నాయి. రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లు పరిధిలో ఉన్న మండలాలను కొత్త జిల్లాలో చేర్చారు. రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో 8 మండలాలు ఉన్నాయి. అందులో రంపచోడవరం, దేవీపట్నం, వై. రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం , మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉన్నాయి. చింతూరు రెవెన్యూ డివిజన్ 4 మండలాలు ఉన్నాయి. ఎటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం (వి.ఆర్. పురం) మండలాలు ఉన్నాయి. ఇప్పటివరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లను కలిపి ఈ నూతన జిల్లాగా ఏర్పాటు చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలనను ప్రజలకు మరింత దగ్గర చేయడమే కొత్త జిల్లా ఏర్పాటు ప్రధాన ఉద్దేశం. రంపచోడవరం వృత్తి శిక్షణ కేంద్రం (వైటిసి) లో పోలవరం నూతన జిల్లా కార్యాలయం బుధవారం ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

# బాబు జగజ్జీవనరామ్ విగ్రహ ప్రతిష్టాపనకు శంకుస్థాపన చేసిన - ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం, మేజర న్యూస్ :** సమాజంలో యువత సామాజిక సేవ స్ఫూర్తిగా కలిగి ఉండాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మండలం మండలంలోని వేలచింతలగూడెం గ్రామంలో గ్రామంలో ఎండిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహ నిర్మాణానికి ఆయన మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు అన్ని రంగాల్లో రావాలని, చరిత్ర కలిగిన దేశ నాయకులను స్ఫూర్తిగా తమలో నిపుకోవాలని, సామాజిక సేవతోపాటు గ్రామ అభివృద్ధికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సంఘ యువకులకు భవిష్యత్తులో ఆచరించవలసిన విధివిధానాలపై ఎమ్మెల్యే మద్దిపాటి పార్టీ వెంకటరాజు దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఎండిఎఫ్ సంఘ యువకులు, ఎన్టీఆర్ సంఘ ఉపాధ్యక్షులు గల్లా కాంతారావు, కార్యదర్శి కౌలూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు



**శంఖవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సమర్థ నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింట్లోనూ సమగ్ర అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగంగా ముందుకు పరుగులు తీస్తోందని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొచ్చాయని, ప్రజల్లో విశేష ఆదరణ పొందుతూ సూపర్ హిట్‌గా నిలిచాయని ఆమె పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లకు పైగా సహాయం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6 వేల కోట్లకు పైగా మద్దతు అందించామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ. 50 వేల కోట్లకు పైగా వ్యయం చేసి పేదలు, వృద్ధులకు భరోసా కల్పించామని అన్నారు. దీపం-2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అన్న క్యాంటీన్ల ద్వారా కోట్లాది భోజనాలు అందిస్తూ పేదల జీవితాల్లో నమ్మకం పెంచుతున్నామని చెప్పారు. విద్య, ఉద్యోగ రంగాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని అన్నారు. జూనియర్ లాయర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు గౌరవ వేతనం, గ్రాట్యుటీ అమలు చేశామని పేర్కొన్నారు. 75 లక్షల మంది విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్థిక అభివృద్ధి దిశగా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం, వన్ ఫ్యామిలీ%-%వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు చేస్తున్నామని, విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తూ భారీ పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని వివరించారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో పోలవరం పనులు వేగవంతం చేయడం, రైతులకు 24 గంటల్లో చెల్లింపులు, గ్రామీణ రోడ్లు, తాగునీటి పనులతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు.

## అట్లాంటిక్స్ పోటీలో మెరిసిన ఆదివాసీ ఉపాధ్యాయులు



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక నల్లకుంట ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నాగిరెడ్డితోపాటు మరో ఇద్దరు, 2025 డిసెంబర్ 27, 28 తేదీలలో 12వ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర చాంపియన్ షిప్ - 2025 డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ వేదికలో 30 సంవత్సరాల వయసు నుండి 110 సంవత్సరాల వయసు వరకు వివిధ కేటగిరీలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో, 45 నుండి 50 సంవత్సరాల వయసు గ్రూపులో షాట్ పుట్ గోల్డ్ మెడల్ (బంగారు పతకం), 100 మీ. పరుగు పందెంలో సిల్వర్ మెడల్ (రజత పతకం), జావెలిన్ త్రో సిల్వర్ మెడల్ (రజత పతకం) సాధించడం జరిగింది. 30 జనవరి 2026 నుండి 2 ఫిబ్రవరి 2026 వరకు రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం జరిగినది. వీరిని అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## న్యూ ఇయర్ మత్తులో డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవు

- చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ



**చింతూరు, మేజర్ న్యూస్ :** యువత న్యూ ఇయర్ సందర్భంగా మత్తులో తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని చింతూరు సిఐ గోపాలకృష్ణ అన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏఎస్పి హేమంత్, ఆదేశాల మేరకు మద్యం సేవించి వాహనాలను అడిగితే ఎలాంటి సానుభూతి లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. టూ వీలర్ పై ముగ్గురు వ్యక్తుల ప్రయాణిస్తే కేసులు పెడతామన్నారు. అలాగే మితిమీరిన వేగంతో ప్రయాణించకూడదని, అలా ప్రయాణించేవారిపై కూడా కేసులు పెడతామన్నారు. ప్రతి సంవత్సరం న్యూ ఇయర్ వేడుకలు సమయంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ శాఖ తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలు కుటుంబంతో సురక్షితంగా జరుపుకోవాలని, మత్తులో వాహనం నడిపే నేరమే అని దానికి శిక్ష తప్పదని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే తక్షణమే అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తావని తెలిపారు. మహిళలు, యువత, వృద్ధుల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా ముగియాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచిస్తున్నారు. మత్తు వద్దు- భద్రత ముద్దు అని మండల ప్రజలు అర్థం చేసుకొని పోలీసు శాఖకు సహకరించాలని సీఐ గోపాలకృష్ణ కోరారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం,మేజర్‌న్యూస్ :** యువత క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని క్రీడలతోటే మానసిక ఒత్తిడి తగ్గుతుందని ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు అన్నారు. గోపాలపురం మండలం వేల చింతల గూడెంలో సంక్రాంతి సంబరాలు భాగంగా సంక్రాంతి సంబరాలు భాగంగా సంక్రాంతి సంబరాలు కమిటీ ఆర్ అండ్ ఎం ఫౌండేషన్ అధినేత గంట మధు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో క్రీడలు అంతర్భాగమైనప్పుడే ఆరోగ్యకరమైన నిర్మించవచ్చు అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు అవసమయ్యే సామాగ్రిని యువతకు దాతలు స్వచ్ఛందంగా అందించాలని తద్వారా క్రీడలపై యువత అవగాహన చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండియా, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు కొర్లపాటి రామచంద్రరావు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కఱ్ఱ విసిరి.. పతకం కొట్టి...

**– రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రీరాం నగర్ విద్యార్థుల 'కదన కుతూహలం'!**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** గురువులు వేసే బలమైన పునాదిపైనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిర్మితమవుతుందని కాకినాడ శ్రీరామ్ నగర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు మరోసారి నిరూపించారు. నెల్లూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కఱ్ఱసాము పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు తమ అద్భుత ప్రతిభతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. ఈ విజేతలను అభినందించేందుకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఎస్.ఎన్. మూర్తి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఇంజనీర్ గట్టి సత్యనారాయణ విద్యార్థులను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి విజయం వెనుక గురువుల కృషి దాగి ఉంటుందని, వారి అంకితభావమే విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని కొనియాడారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, ప్రధాని నరేంద్ర మోదీ క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. కిరణ్ బేడీ, పి.టి. ఉష వంటి ప్రముఖులతో పాటు క్రికెట్ రంగంలో రాణిస్తున్న శ్రీచరణిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే పాఠశాల హాకీ జట్టుకు అవసరమైన క్రీడా సామాగ్రిని అందిస్తానని హామీ ఇచ్చారు.

మరో అతిథి శ్రీరామ్ స్పోర్ట్స్ అధినేత ధార శాస్త్రులు, సునీత దంపతులు మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుంకర రామకృష్ణ, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సామ్యేల్ జాన్, నాగభూషణం, కుమారి, జయరాజు, శ్రీను తదితరులు పాల్గొని విద్యార్థుల విజయాన్ని వేడుకగా జరుపుకున్నారు. నూతన సంవత్సర కానుకగా విద్యార్థులు సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## చదువుకునే టైంలో ప్రేమలో పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**– ఎస్ఐ శివకుమార్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుకునే టైంలో ప్రేమనే పిచ్చిలో పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని స్థానిక ఎస్సై శివకుమార్ తెలిపారు. మంగళవారం రాజవొమ్మంగి ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల హాస్టల్‌లో ఆన్లైన్ ఫ్రాడ్స్, ఉమెన్ సేఫ్టీ, శక్తి యాప్, రాగ్గింగ్,ఈవె టీసింగ్ వంటి విషయాలపై ఎస్ ఎస్ శివకుమార్ అవగాహన కల్పించారు. అనంతరం హాస్టల్ లో ఉన్నంతకాలం క్రమ శిక్షణగా ఉండాలని, సోషల్ మీడియాలో ఆక్టివ్‌గా ఉండి లవ్ అఫైర్స్ పెట్టుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని, లవ్ ఫెయిల్యూర్ కారణంగా, ఎగ్జామ్స్‌లో ఫెయిల్ అయ్యామని, ఎగ్జామ్స్‌లో మార్క్స్ తక్కువ వచ్చాయని సూసైడ్ చేసుకోవాలని అనుకోవద్దని, బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై విద్యార్థినులకు సూచించడం జరిగింది.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు జమాల్ ఖాన్ ఆసరా

**– ఇళ్ళ నిర్మాణానికి సామాగ్రి వితరణ**




**ఎటపాక, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు, సర్వం కోల్పోయిన ఆదివాసి కుటుంబాలకు ఆయుర్వేద వైద్యులు, జెకేసిటీ చైర్మన్ జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామాగ్రిని మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని నల్లకుంటలో గత నెల తెల్లం శ్రీను, తెల్లం సత్యరాజు అనే ఆదివాసి గిరిజనుల ఇండ్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోవడంతో సర్వం కోల్పోయారు. ఈ విషయాన్ని గ్రామస్తులు ఇరుగు పొరుగువారు జేకేసిటీ చైర్మన్ జమాల్ ఖాన్‌కు వారి పరిస్థితిని వివరించారు. ఆయన దానికి స్పందించి ఇళ్ల నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులను, ఇనుప పైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, పి.సల్మాన్ రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటనలో ఉన్న వీధి బాలలను గుర్తించుట కొరకు స్పెషల్ డ్రైవ్

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలంలో శ్రీ భీమేశ్వర ఆలయ ప్రాంగణం రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ నందు బిక్షాటనలో ఉన్న బాలలను, వీధి బాలలను గుర్తించుట కొరకు మంగళవారం స్పెషల్ డ్రైవ్ మరియు అవగాహన కార్యక్రమాలు జరిగింది.

ఈ డ్రైవ్‌లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు క్రాఫ్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి, చినబాబు,దుర్గాభవాని మరియు కాఫ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ డ్రైవ్‌లో ఆరుగురు పిల్లలు బిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించడం జరిగింది. వీరు నలుగురు పిల్లల కుటుంబాలు కలకత్తా నుండి ఇద్దరు పిల్లల కుటుంబాలు పల్నాడు జిల్లా నుండి వలస వచ్చి జీవనాధారం రిత్యా తల్లులతో కలిసి భిక్షాటన చేస్తున్నారు. ఈ డ్రైవ్ లో గుర్తించిన బాలలను మరియు తల్లులను జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు వర్చువల్ కాల్ ద్వారా హాజరు పరిచడం జరిగింది. వారు ఈ యాచక వృత్తిలో ఉన్న తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చి మరల ఇలా పునరావృతం అయితే బాలల న్యాయ చట్టం సెక్షన్ 76(1) ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని వారు వద్ద నుండి లిఖిత పూర్వకంగా అంగీకార పత్రం తీసుకోవడం జరిగింది. మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు ఆదేశాల మేరకు పిల్లలను వారి తల్లులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ

బాలలతో భిక్షాటన చేయిస్తే చట్ట రీత్యా నేరం మరియు జైలు శిక్షతప్పదు.



బాలలతో భిక్షాటన చేయిస్తే ఆ వ్యక్తికి 5 ఏళ్ళ జైలు శిక్ష, రూ. లక్ష వరకూ జరిమానా విధించే అవకాశం ఉందని తెలియ పరిచారు . ఎవరైనా బాలలచే భిక్షాటన చేయించేందుకు ప్రయత్నించినా, అందుకు ఉపయోగించుకున్నా, బాలబాలికలు భిక్షాటన చేసేందుకు కారకులైన వారిపై బాలల న్యాయ చట్టం–2015, సెక్షన్ 76 (1) ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణించ బడుతు ందన్నారు. ఎక్కడైనా బాలలతో భిక్షాటన చేయిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గా రాణి, సోషల్ వర్కర్ చినబాబు, ఔట్రిచ్ వర్కర్ దుర్గా భవాని, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కుమారి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 30వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ముక్కోటి దేవతలు కొలువుదీరే ఈ మహా పర్వదినాన స్వామివారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల నుండే కాక దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. శ్రీమహావిష్ణువు అనుగ్రహం ఉత్తర ద్వార దర్శన భాగ్యంతో కలుగుతుందని భక్తుల నమ్మకంతో వేకువజామునుండే అధిక సంఖ్యలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ నేతృత్వంలో సిబ్బంది చక్కని ఏర్పాట్లు చేయటంతో భక్తుల రద్దీని తట్టుకొని స్వామివారి దర్శనం భక్తులందరికీ కలిగేటట్టు చేశారు. జాతీయ రహదారి పక్కనే ఉండటంతో ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా పెరవలి పోలీస్ వారు బందోబస్తు నిర్వహించారు. భారీ సంఖ్యలో విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## గోల్డ్ మెడల్స్ సాధించిన సామర్లకోట విద్యార్థులు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మదర్ థెరిస్సా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అకాడమీ 19వ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ కాంపిటీషన్ వేడుకలలో భాగంగా సామర్లకోట టౌన్‌కు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిభ చాటి గోల్డ్ మెడల్స్ సాధించారు. గవర్నమెంట్ హై స్కూల్, సామర్లకోట నుంచి క్రాఫ్ట్ టీచర్ ఆర్.విజయ్ కుమారి మార్గదర్శకత్వంలో విద్యార్థు లు ఎం. కృష్ణ, ఎం.శామ్యూల్ రాజ్, వి.మహేష్, పీ. ప్రిన్స్, ఏ. పార్థు, ఎం. రాహుల్ సంతోష్ మొత్తం 20 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సర్టిఫికెట్లు గెలుపొందారు. సామర్లకోట నుంచి పలువురు ఉపాధ్యాయులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండపేటలో జరిగిన రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం, క్రాఫ్ట్, పాటలు, డాన్స్, చెట్లను రక్షించడం అంశంపై స్పీచ్ పోటీల్లో సుమారు 1200 మంది చిన్నారులు పాల్గొనగా, అందులో 200 మంది చిన్నారులు గోల్డ్ మెడల్స్ సాధించారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానోత్స వంలో అందజేశారు. ఈ సందర్భంగా సామర్లకోట మండలం ఎం.ఈ. ఓ లు వై శివరామకృష్ణ, పి పుల్లయ్య గవర్నమెంట్ హై స్కూల్ హెచ్.ఎం ప్రసన్న అప్పారావు, రామ నారాయణ పాల్గొని విజేతలను అభినందించి సత్కరించారు.

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా రంగనాగ్

**– అభినందించిన జనసేన నాయకులు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప తనయులు, పెద్దాపురం నియోజకవర్గ యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్ నియమితులైనా విషయం విదితమే. ఈ మేరకు రంగనాగ్‌ను మంగళవారం నియోజక వర్గ జనసేన నాయకులు కలిసి ఘనంగా అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రంగనాగ్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రంగనాగ్ ను నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు సరోజ వాసు, పిట్టా జానకి రామారావు, తుమ్మల ప్రసాద్, అత్తిలి కృష్ణ తదితరులు దుస్సాలువాతో సత్కరించి, పూల మాలలతో, పుష్ప గుచ్చాలతో అభినందించారు.

# అందరి సహకారంతోనే మండలాభివృద్ధి





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి అధ్యక్షతన, జడ్పిటిసి సభ్యురాలు పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, ఎంపీడీవో ప్రసాద్, సర్పంచులతో, ఎంపీటీసీలతో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి మాట్లాడుతూ మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సకాలంలో అందించాలని ఆమె అన్నారు. రంపచోడవరం మండలంలో ఎన్ని పాఠశాలలు ఉన్నవి అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన కోడిగుడ్లు, చెక్కిలు నిబంధన ప్రకారం విద్యార్థులకు అందించాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధన ప్రకారం మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలు చేయాలని ఆమె అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫేషియల్ హాజరు ఏ విధంగా వేయిచున్నది నివేదికలు సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారిని ఆమె తెలిపారు..ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలనే ఆమె అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన మంజూరైన అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు పరివేక్షించి పనులు పూర్తిచెయ్యాలని ఆమె అన్నారు. రంపచోడవరం జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి పండ వెంకటలక్ష్మి మాట్లాడుతూ మండలంలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అన్ని గ్రామాలలోని ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించాలని ఆమె అన్నారు. మండలంలోని కరెంటు కు ఇబ్బంది లేకుండా నిరంతరముగా కరెంట్ అందించాలని సంబంధిత అధికారులను ఆమె పేర్కొన్నారు.మండలంలోని దోమలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పాకింగ్ చేసి దోమలు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆమె కోరారు. వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి పై ఆమె ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వి.లక్ష్మి, తుర్రం వెంకటేశ్వరరావు దొర, కుంజం వంశీ, సర్పంచులు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, సిడిపిఓ కె.ఉమా, ఉపాధి హామీ పథకం ఏపీవో సత్యనారాయణ, ఏఈ శ్రీనివాసరావు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి సన్నిధిలో

## ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రంగనాగ్







**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తొలి తిరుప తిలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానం నందు పెద్దా పురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామ స్వామి (బాబు), కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగ నాగ్‌లు ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వీరికి దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో వేదపండితులు స్వాగతం పలికి, స్వామి వారి దర్శనం కల్పించి, తీర్ధప్ర సాదాలు, వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, అందజేశారు. ఈ కార్యక్ర మంలో వేదపండితులు పెద్దింటి నారాయణా చార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ధర్మకర్తలు, పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

## కొప్పర్రులోలో సీతారామస్వామి గ్రామోత్సవం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోనికొప్పర్రు శ్రీ సీతారామస్వామి గ్రామోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజా. భజంత్రీలు. డోలు సన్నాయి తో. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోలిశెట్టి గణేశ్వరరావు, సభ్యులు స్వామివారిని గ్రామ వీధులలో భక్తుల దర్శనార్థం పల్లకిపై తీసుకువెళ్లారు. గ్రామస్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో మైక్రోఫెస్ట్ - 2025

### - సూక్ష్మ జీవశాస్త్రంలో మరిన్ని పరిశోధనలు జరగాలి

### - అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మైక్రోఫెస్ట్ 2025 నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సూక్ష్మజీవ పరిశోధన అంశాలపై వివిధ పోటీలు నిర్వహించారు. లూయీ పాశ్చర్ జయంతి సందర్భంగా నాలుగు రోజుల పాటు విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్ట్ ప్రెజెంటేషన్ వంటి అంశాలలో పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ నేటి వైద్యరంగంలో సూక్ష్మజీవ శాస్త్రం యొక్క ప్రాధాన్యత చాలా ముఖ్యమని విద్యార్థులు పరిశోధన దృక్పథంతో పాఠాలను చదవాలని అన్నారు. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకునే జాగ్రత్తలే మేలని వ్యాక్సినేషన్ ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయ వచ్చని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మైక్రో బయాలజీ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు వి అనిల్, డి మాధవి రత్నప్రియ, సుభాషిణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 8 మంది పేకాట రాయుళ్లు అరెస్టు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారులో తిరుమలయపాలెం వెళ్లే రోడ్డులో మంగళవారం 8 మంది పేకాట రాయలను అరెస్టు చేసినట్లు జగ్గంపేట ఎస్సై రఘునందన్ రావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పేకాట అడుతున్న వారిని అదుపులో తీసుకొని వారి వద్ద రూ.13 వేల 200 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐ వై ఆర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ జగ్గంపేట సర్కిల్ పరిధిలో ఉన్న జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల్లో ఎక్కడైనా కోడిపందాలు, గుండాటలు పేకాటలు, బొమ్మ బరుసు, ఎత్తులాట, కోత బంతి ఆట లాంటి జూద క్రీడలకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సర్కిల్ పరిధిలో ఎటువంటి అసంఘిక కార్యక్రమాలు జరిపిన కాకినాడ జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 94949 33233, 9440796529 లేదా 94407 96508 , లేదా 100 లేదా 112కు సమాచారం ఇవ్వ వలసినదిగా ప్రజలను ఆయన కోరారు.

## ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోండి

### - ఎస్సై వినోద్



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ అడ్డతీగల మండలంలోని ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని అడ్డతీగల ఎస్సై వినోద్ సూచించారు. నూతన సంవత్సర సందర్భంగా యువత రోడ్లపై కార్లు బైక్ రేసింగ్ లకు పాల్పడరాదని అనుమతి లేకుండా ఎక్కడపడితే అక్కడ బాణాసంచా కాల్చరాదని సూచించారు రోడ్లపై మద్యం సేవించడం, ఇతరుల ప్రశాంతతకు భంగం కలిగించడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి అశ్లీలతకు తావు లేదని పరిమితికి మించి డీజే వేడుకలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ముందస్తు సమాచారం స్థానిక పోలీసులకు అందజేయాలని సూచించారు. అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పై నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే శిక్షలకు గురికాక తప్పదని హెచ్చరించారు.

## గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లకు శిక్షణ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేయర్లు అందరికీ రెవెన్యూ సమస్యల పరిష్కారము గురించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అనేక మార్గదర్శకములపై శిక్షణా తరగతులు మంగళవారం తహసీల్దార్ కే చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. సదరు శిక్షణా తరగతులలో జాయింట్ ఎల్ పి ఏమ్ లను సబ్ డివిజన్ చేయుటకు, విస్తీర్ణ వ్యత్యాసములను సరి చేయుటకు, సబ్ రిజిస్ట్రారు కార్యాలయములో రిజిస్ట్రేషన్లు జరుగునపుడు ఆటో మ్యుటేషన్ల విధానములో జరిగే పొరబాట్లను సరి చేయుటకు తీసుకొనవలసిన చర్యల గురించి సూచనలు యిచ్చుట జరిగినది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వము వారు రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణకు యిచ్చిన సూచనలు వారికి వివరించుట జరిగినది. పి జిఆర్ ఎస్ వ్యవస్థ క్రింద ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించుట మరియు వాటి పరిష్కారము కొరకు వారితో సానుకూలముగా, సౌమ్యముగా మాట్లాడవలసిన అవసరతను వివరించుట తహసీల్దార్ వివరించారు.

# ముగిసిన ఆర్టీసీ డ్రైవర్ల శిక్షణా తరగతులు

**- రక్తదానం చేసిన 32 మంది డ్రైవర్లు**



**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం జోనల్ ట్రైనింగ్ కాలేజీ నందు గత నెల రోజులుగా నిర్వహిస్తున్న హైర్ బస్ మరియు ఆన్ కాల్ డ్రైవర్ల ప్రమాద రహిత శిక్షణా తరగతులు విజయవంతంగా ముగింపు దశకు చేరుకున్నాయి. గత నెల నవంబర్ 28వ తేదీన తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి వై.ఎస్.ఎన్ మూర్తి చే ప్రారంభించబడిన ఈ శిక్షణలో, ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి మరియు ఏలూరు జిల్లాల్లోని 16 డిపోలకు చెందిన మొత్తం 1050 మంది డ్రైవర్లకు శిక్షణ కల్పించారు. ప్రతిరోజు ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీస్ మరియు రవాణా శాఖ అధికారులచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. నేడు జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి వై.ఎస్.ఎన్ మూర్తితో పాటు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవి కుమార్, సంపత్ కుమార్ పాల్గొని డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలు మరియు ప్రమాద రహిత డ్రైవింగ్ నైపుణ్యాల గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంవిఐ రవికుమార్ మరియు సంపత్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో అధికారి వై.ఎస్.ఎన్ మూర్తి మరియు సంపత్ కుమార్ స్వయంగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, మొత్తం 32 మంది డ్రైవర్లు రక్తదానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ప్రసూనాంబ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**- కాకినాడ నగర పాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్. సత్యనారాయణ**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** 2026 జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీన నిర్వహించనున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.సత్యనారాయణ తెలిపారు.

మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయం నుండి కాకినాడ నగరంలోని సచివాలయ ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జనవరి 1వ తేదీ ఆంగ్ల నూతన సంవత్సరం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద అవ్వతాతలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర పింఛనుదారులకు డిసెంబర్ 31వ తేదీననే పింఛన్ల పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఉదయం 6.30 గంటల నుంచే సచివాలయ సిబ్బంది పింఛనుదారుల ఇంటి వద్దకే వెళ్లి సొమ్ము అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, టీపీఆర్ఓ శైలజ, మేనేజర్ సీతారాం తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫస్ట్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ





**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఫస్ట్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి బంగారు, రజిత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో ఫార్చిసెస్ స్కూల్‌కు చెందిన డి.దాత్రి, కె.ఆకాంక్ష, కె.హర్ష, డి.పావని, డి.లికిత్, వై.హస్యజ్యోతి, బి.లావణ్య, టి.చరణ్, కె.వేణుమాధురి, కె.తేజస్విని, ఎన్.ఆధ్య శ్రీ, జి.కీర్తి ప్రియ, రూట్స్ స్కూల్‌కు చెందిన జె.వి.హర్ష, లాసాలెట్ స్కూల్‌కు చెందిన సహారా రేఖ,

జస్వీర్ పాఠశాలకు చెందిన పి.జంఖతా రథన్ సాయి, ప్రతిభ పాఠశాలకు చెందిన ఎం.శ్రీ వైష్ణవి, ఎం.శ్రీ కృతిక్, సీతానగరం జ్ఞానిధి విద్యానికేతన్ స్కూల్‌కు చెందిన గౌతమ్ ఆనంద్, గౌతమ్ అఖిల్, అలాగే కంటిపూడి మున్సిపల్ హై స్కూల్, టౌన్ హై స్కూల్, జడ్పీహెచ్ స్కూల్ ధవలేశ్వరంలకు చెందిన ఆర్.భవిష్య, ఆర్.ఈషా నయన, బి.భవ్య శ్రీ, వై.శరణ్య మాధురి, జి.కంజనా, బి.హర్షిత, బి.నాగ చైతన్య, ఎం.శ్రీ సాహితి, ఎన్.కృపా, ఎ.దీక్షిత, కె.భువన, కె.శ్రీ వల్లి, ఎస్.సంధ్య రమణి, కె.ఎస్.ఎస్.నందిని, ఉష్రశ్రీ, గీతికా, హరిత, గంగ మహేశ్వరీ, యానేశ్వరి డి.ఐశ్వర్య, ఎం.జాన్ మల్లకి పోటీల్లో పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు.విజేత విద్యార్థులను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సర్టిఫికెట్లు అందజేసి, మెడల్స్ వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం కరాటే, కుంపు వంటి మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని, ముఖ్యంగా అమ్మాయిలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. గ్రాండ్ ఛాంపియన్‌షిప్ బ్లాక్ బెల్ట్ విభాగంలో బాయ్స్ విభాగంలో జాక్వెస్ గర్ల్స్ విభాగంలో వెంకట కావ్య శ్రీ గ్రాండ్ ఛాంపియన్ కప్స్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు మాస్టర్ పిల్లి అరుణ్ కుమార్, కోచ్ పైడిమాళ్ల సుధీర్ కుమార్, అనూష తేజేశ్వని, స్కూల్ డైరెక్టర్ సూర్యకుమారి, ఉమెన్స్ కాలేజీ్రాణ ఎ. సుధారాణి తదితరులు పాల్గొన్నారు

## సబ్ జైలును సందర్శించిన 7వ అదనపు జిల్లా జడ్జి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం సబ్‌జైల్‌ను మంగళవారం పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్ర మౌళీశ్వరి సందర్శించి ముద్దాయిల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ముద్దాయిలకు అందుతున్న భోజనం, మంచినీరు, మరియు ఇతర వసతి సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి, డిఎస్పి డి.శ్రీహరిరాజు, సోషల్ వెల్ఫేర్ అధికారిణి వై.వాణి, డివైఇఓ ప్రభాకరశర్మ, పిడబ్ల్యూడి ఇఇ శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ జగదాంబ, ఎడిఎ ఎన్.దైవకుమార్, సబ్‌జైల్ సూపరింటెండెంట్ రమణబాబు,అడ్వకేట్ ఎ.ప్రభూజీ, వలంటీర్ కె.జ్యోతి, తదితరులు ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా లక్ష తులసి పత్రి అర్చన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్ర మైన రాజవొమ్మంగిలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష తులసి పత్రి అర్చన జరిగింది. ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళ వారం తెల్లవారుజామున పురోహితులుస్వామివారికి పూజలు నిర్వహించారు. ఉదయం 6:30 కు ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి భక్తులు స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. పురోహితులు స్వామి వారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఆలయ ధర్మకర్త అడ్డూరి వీర వెంకట సత్యనారాయణ, కృష్ణ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## యునైటెడ్ కాపు అనిత క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**నర్సాపురం, మేజర్ న్యూస్:**వైకుంఠ ఏకాదశి సందర్భంగా నర్సాపురంలో వేంచేసియున్న శ్రీ ఆదికేశవ ఎంబరు మన్నారు స్వామి కోవెల దగ్గర యాచకులకు యునైటెడ్ కాపువనితా క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టి.డి.పి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు హాజరై మాట్లాడుతూ కాపు వనితా క్లబ్ సేవలను కొనియాడారు. కాపు వనితా క్లబ్ ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల తండ్రి పుప్పాల పానకాలరావు జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డా.రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజు న వనితా క్లబ్ ద్వారా ఈ సేవాకార్యక్రమం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాపు వనితాక్లబ్ ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల, కార్యదర్శి రంగినీడి భరణి , సహకార్యదర్శి గంటా వెంకటరమణ, సభ్యులు ఆర్కవ్ వాణి, చింతాలక్ష్మి, మేడిచర్ల వాణి ,పూజిత, కుసుమ, వరలక్ష్మి కొప్పా ద రవీంద్రనాథ్ ఠాగూర్,ఆకన సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.